తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
15 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

- 90 మంది సభ్యులతో 3 ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి) :** వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

వార్త మెయిన్ 7లో





## త్రివర్ణ రంగులతో తినుబండారాల తయారీ భేష్

- బల్దియాలో హర్ గర్ తిరంగా హర్ గర్ స్వచ్ఛత కార్యక్రమం
- డిఆర్‌సిసి ఆపరేటర్స్‌ను అభినందించిన మేయర్

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 14(జనంసాక్షి):** త్రివర్ణ రంగుల తో తినుబండారాల తయారీ భేష్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. హర్ గర్ తిరంగా హర్ గర్ స్వచ్ఛత కార్యక్రమం లో భాగం గా జీ డబ్ల్యూ ఎం సి, ఐటీసీ వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ పాల్గొని డిఆర్‌సిసి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భం గా పొడి వనరుల సేకరణ కేంద్రం (డిఆర్‌సిసి) ఆపరేటర్స్ త్రివర్ణ రంగులతో తినుబండారాలను తయారు చేయడం దేశ భక్తి భావాన్ని పెంపొందిస్తుందన్న మేయర్. శుక్రవారం (ఆగస్టు 15) సందర్భం గా కార్పొరేషన్ మిగతా 8లో..



## దక్షిణ భారత మానవ హక్కుల ఉపాధ్యక్షుడిగా చాడ రవీందర్ రెడ్డి

**భీమదేవరపల్లి, ఆగస్టు 14 (జనం సాక్షి) :** దక్షిణ భారతదేశం మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షులుగా చాడ రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన చాడ రవీందర్ రెడ్డిని హెచ్‌ఆర్సీ సంస్థ దక్షిణ భారతదేశ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా నమోదు చేయబడిందని అన్నారు. మానవ హక్కుల సంఘం మానవ హక్కులను రక్షించడానికి, హక్కులను ప్రోత్సహించడానికి



నేరాలు ,అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తుందని మానవ హక్కుల సంఘాలు వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి , సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యతను పెంపొందించడానికి కృషి చేస్తానని అన్నారు.సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడిగా రవీందర్ రెడ్డిని నియమించడం జరిగినది. ఈ పదవిలో రెండు సంవత్సరాల కాల పరిమతి కొనసాగుతారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన, జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్,జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు, రంగు శ్యాంసుందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బస్టాండ్ ఇలా... ప్రయాణం సాగేది ఎలా?

- బస్టాండ్ కు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- చినుకు పడితే చిత్తడిగా మారి
- గుంతలు గుంతలై నీరు నిలిచి కుంటను తలపిస్తున్న ఆర్టీసీ బస్టాండ్
- చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్



**గూడూరు, ఆగస్టు14 (జనంసాక్షి) :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గూడూరు ఆర్టీసీ బస్టాండ్ లో నీరు నిలిచి కుంటను తలపిస్తుంది.గత కొన్ని నెలలుగా గుంతల మయంగా ఉన్నా ప్రయాణ ప్రాంగణం వర్షపు నీరు చేరగానే చిన్నపాటి కుంటలను పోలిన మాదిరిగా నీరు నిలిచి అసౌకర్యంగా ఉంటుంది. వాహనాలు బస్టాండ్ లోకి వచ్చి పోయేటప్పుడు ప్రయాణికులు మీద పడటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.గుంతలు పూడ్చి వేయాల్సిన నాయకులు పట్టించుకోకపోవడంతో మాములుగా ఉన్న గుంతలు పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడ్డాయి.దీంతో చిన్నపాటి వర్షం వచ్చిన గుంతలో నీరు చేరి కుంటల మాదిరిగా తలపిస్తున్నాయి.గుంతలు పూడ్చడానికి పెద్ద ఎత్తున ఖర్చు రాకున్నా వాటిని పూడ్చడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మిగతా 8లో..




## సీసీ కెమెరాల ఆధారంగా దొంగ పట్టివేత

**రామకృష్ణాపూర్, ఆగస్టు 14 (జనంసాక్షి):** బొక్కలగుట్ట గ్రామ సమీప అడవిలో అటవీశాఖ ఏర్పాటు చేసిన రెండు కెమెరాలను దొంగిలించిన ఘటనలో, రామకృష్ణాపూర్ పోలీసులు సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకున్నారు. బీట్ అధికారి మోటాపలుకుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై రాజశేఖర్, దర్యాప్తులో భాగంగా గ్రామంలోని పలు సీసీ కెమెరాలను పరిశీలించారు. పుటేజీలో అనుమానాస్పదంగా మిగతా8లో..

## వివేకానంద పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**సారంగాపూర్,ఆగస్టు14(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో గల వివేకానంద హై స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణల తో పిల్లలు ఎంతో సంతోషంగా ఆటపాటలతో వేడుకలను విజయవంతం చేశారు. ఇందులో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సముద్రాల గీత, ప్రిన్సిపాల్ కే విమల పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అదనపు తరగతి గది కోసం వినతి



**నెరడిగొండ ఆగస్టు14(జనంసాక్షి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామ ఎంపిపిఎస్ పాఠశాలకు అదనపు తరగతి గది, ప్రహరీ గోడ,వంటగది మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని గురువారం రోజున బోథ్ నియోజకవర్గ కాంగ్రేస్ ఇంచార్జి ఆడే గజేందర్ కు వినతి పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడే నూర్ సింగ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం కలసి అందజేశారు.ఆడే గజేందర్ సానుకూలంగా స్పందించి పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## సింగరేణి పాఠశాల సమస్యలను వెంటనే తీర్చాలి



**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డితో కలిసి సందర్శించారు.ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ స్కూల్‌లోని ప్రతి తరగతి గదిని పరిశీలించి, విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రధానంగా స్కూల్ బస్సు సౌకర్యం కల్పించాలి, బెంచ్‌లకు రంగులు వేయాలని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , సింగరేణి జీ.ఎం.నుసిఎస్ఆర్ నిధుల నుంచి అవసరమైన అన్ని సౌకర్యాలను తక్షణం అందించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సింగరేణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రీమియం బయోస్టిమ్యులెంట్ లైసెన్స్ వెంటనే మంజూరు చేయాలి



**నర్సంపేట ఆగస్టు 14 (జనంసాక్షి):** గత పది సంవత్సరాలుగా అధిక దిగుబడి, మెరుగైన నాణ్యత అందించే ప్రీమియం బయోస్టిమ్యులెంట్ ఉత్పత్తిని వాడుతున్నామని. గాదగోని సుదర్శన్ గురువారం తెలిపారు ఆయన మాట్లాడుతూ.. జూన్ 16న ఈ ఉత్పత్తికి సంబంధించిన లైసెన్స్ గడువు ముగి సిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తరువాత నుంచి లేదా 3 ఎక్స్‌టౌన్షన్ రాక పోవడంతో మార్కెట్లో ఉత్పత్తి అందుబాటులో లేదని వివరించారు. దీంతో పంటల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతూ, దిగుబడి తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం స్పందించి లైసెన్స్ రెన్యువల్ చేయాలని కోరారు.

# 20 మందితో బిజెపి జిల్లా పూర్తి కమిటీ ఏర్పాటు

- జిల్లా కేంద్రంలో జాతీయ జెండాతో తిరంగా యాత్ర
- బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి

**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి 20 మందితో పూర్తి కమిటీ ప్రకటించడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి జిల్లా పూర్తి కమిటీ 20 మంది తో ప్రకటించారు. 6 మంది సభ్యులు ఉపాధ్యక్షులుగా దాసరి తిరుపతిరెడ్డి, మోరే రవీందర్ రెడ్డి, వేషాల సత్యవతి, కోడెపాక స్వరూప, శ్యామల మధుసూదన్ రెడ్డి, గొర్రె శశి కుమార్, ముగ్గురు సభ్యులను జిల్లా ప్రధాన కార్యదర్శులుగా దొంగల రాజేందర్, తాటికొండ రవికుమార్, పెండాల రాజ్, జిల్లా కార్యదర్శులుగా 6 మంది సభ్యులను, అన్ని విభాగాల నుంచి పూర్తి కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. అందరి సమిష్టి నిర్ణయంతో యువతకు పెద్ద పీట వేస్తూ అన్ని వర్గాలను కలుపుకుంటూ క్రమశిక్షణ గల కార్యకర్తలను నియమించాం . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేస్తూ బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెబుతూ అధిక స్థానాలు గెలుస్తాం



, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరాలి అన్నారు. కొంతమంది జిల్లాలో బిజెపి పార్టీ పేరు చెప్పి పాఠశాలల దగ్గర వ్యాపారస్తుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్టుగా మా దృష్టికి రావడం జరిగింది వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు . అనంతరం జాతీయ జెండా చేత బూని తిరంగా యాత్ర బిఎంఎస్ కార్యాలయం నుండి భూపాలపల్లి కూడలి వరకు యాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి తప్పనిసరి విధులకు హాజరు కావాలి

- యంత్రాల పని గంటలు పెంచాలి
- భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటు వంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సదస్సు సమావేశాలలో భాగంగా కేటీకే ఓసి 2 ఉపరితల గని నందు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ ఎస్‌డిఎల్ యంత్రాలను, నడపాలని భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం విధులకు హాజరు కానీ ఉద్యోగులను కంపెనీ నుంచి తీసివేసే ప్రక్రియ కొనసాగుతుందని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్మికుడు విధులకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.కవీంద్ర, ఎజీఎం



ఐ.ఈ.డి .జోతి, ఎజీఎంఈఎం, మాల ఎర్రన్న, డీజిఎం ఫైనాన్స్, రాజేశ్వర్, డీజీఎం క్వాలిటీ, కృష్ణ ప్రసాద్,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి. సీఎంఓఐ ప్రెసిడెంట్. నజీర్, ఓ సి,2పిఓ, శ్యాంసుందర్, మేనేజర్, రమాకాంత్, ప్రాజెక్టు ఇంజనీర్, కృష్ణయ్య, సంక్షేమ అధికారి, ప్రశాంత్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతి సమైక్యతకు హర్ ఘర్ తిరంగా యాత్ర



**పరకాల, ఆగస్టు 14 (జనంసాక్షి):** ప్రతి పౌరుడు భారతజాతి సమైక్యతను కాపాడుతూ, భావి తరాలలో దేశభక్తి స్ఫూర్తిని నింపడానికి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు అన్నారు. గురువారం రోజున పరకాల పట్టణంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా యువ మోర్చా, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్ చందర్ రావు ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర బస్టాండ్ కూడలి నుండి ఏబీవీపీ కార్యస్థల్ వరకు తిరంగా యాత్ర నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. సింగి సంతోష్ కుమార్,కాచం గురు ప్రసాద్, పరకాల పట్టణ అధ్య క్షులు గాజుల నిరంజన్, దామర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల మాజీ కౌన్సి లర్ ఆర్పీ. జయంతి లాల్, పరకాల 9 వార్డ్ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు ఎర్రం రామన్న, దగ్గు విజేందర్ రావు, కుక్కల విజయ్ కుమార్, వేముల సదారాణి, వెనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, పైండ్ల రంజిత్,సంగీత, బూత్ అధ్యక్షులు మరాఠీ నరసింహారావు, వెల్దండి హేమంత్,ముత్యాల దేవేందర్, ఉడుత చిరంజీవి,సదా మధుకర్, సారంగ నరేష్, కాగితపు చంద్రమోహన్, పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా బిజెపి శ్రేణుల "తిరంగా" ర్యాలీ



**పాలకుర్తి, ఆగస్టు 14, (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో గురువారం బిజెపి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యం లో బిజెపి శ్రేణులు "హర్ ఘర్ తిరంగా" బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహిం చారు, ఈ ర్యాలీ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చిగేట్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయులు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, ప్రోగామ్ జిల్లా కో - కన్వీనర్ దుంపల సంపత్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రాంరావు, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిండ్ల వెంకన్న,గిరిజన మోర్చ మండల్ అధ్యక్షుడు లకావత్ రవి,మచ్చ సునీల్, అశోక్, సతీష్,ఉపేంద్ర చారీ,గణేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బీసీ ఉద్యమాన్ని అణిచివేయడానికి కృత్రిమ ఉద్యమాలు

- **బీసీ ఆజాథీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్**



**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** దేశంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్న సమయంలో ఆ పోరాటాలను తప్పుదోవ పట్టించడానికి, ఉద్యమాలను అణిచివేయడానికి కత్రిమ ఉద్యమాలను తీసుకురావడం అగ్రవర్ణ పాలకులకు అలవాటైపోయిందని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో ఎప్పు డూ బీసీ ఉద్యమాలు హక్కుల సాధన పోరాటాలు రిజర్వేషన్ల పెంపు కోసం జరిగినప్పుడు వాటికి వ్యతిరేకంగా అనేక కృత్తిమ పోరాటాలను తయారు చేశారని 1990లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం 2006లో రిజర్వేషన్లు వ్యతిరేక ఉద్యమం బహాటంగా జరిగించారని, మండల్ హక్కుల సాధన కోసం మండల కమిషన్ సిఫారసులు అమలు సాధన కోసం ఉద్యమాలు జరుగుతున్న సమయంలో కమండల్ యాత్ర పేరుతో పోరాటాలను తప్పుదోవ పట్టించాలని మళ్లీ ఇప్పుడు రగులుతున్న బీసీ ఉద్యమాన్ని చల్లార్చడానికి తప్పుదోవ పట్టిం చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకమాడుతున్నాయని మార్వాడి గో బ్యాక్ పేరుతో ప్రజలలో చర్చను తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్నాయని అన్నారు, కానీ బీసీల పోరాటం న్యాయబద్ధమైన పోరాటం అని ఇది ప్రజల లోపల నుంచి పుట్టిన ఉద్యమం కనుక జనాభా ప్రతిపాదికన హక్కు లు సాధించేవరకు బీసీల యొక్క అభివృద్ధి సాధికారత అధికారం సాధించే వరకు పోరాటాలు ఆపబోమని ఎలాంటి ఆటంకాలు ఎదురైనా ఎంతటి క్లిష్ట పరిస్థితు లు ఎదురైనా ఉద్యమాలను సజీవంగా ముందుకు తీసుకుపోయి మహాత్ములు కలలు కన్నా రాజ్య సాధన కోసం సమాజ స్థాపన కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని అన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ పదవి కాలం పొడగింపు

- **పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య**



**మల్హార్, ఆగష్టు 14(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రం లోని సహకార సంఘము పాలక వర్గం పదవి కాలం తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చే వరకు పొడగించారు అని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం మళ్ళీ పదవి కాలం పొడగించటంతో పలువురు చైర్మన్ ఇప్ప మొండయ్య కు శాలువాలు కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడు చు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.

# మగ్దుంపురంలో రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):** మండలంలోని మగ్దుంపురం గ్రామంలో మాజీ ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో 70 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేసినట్లు తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను మంజూరు చేసి అందిస్తున్నామని ఈ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీ



**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సీసీ కెమెరా వ్యవస్థను ఎస్పీ కిరణ్ కరే తో కలిసి ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. మొత్తం 160 సీసీ కెమెరాలు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కార్యాలయాలు, మార్కెట్ యార్డులు, పాఠశాలలు, కాలనీలు వంటి ప్రదేశాలలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కెమెరాల ద్వారా నేర నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రత మరింత మెరుగుపడనుందనీ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు అత్యంత ముఖ్యమైన సాధనం అని నేరస్థులు ఎక్కడా దాగలేరనీ ఈ సాంకేతిక పద్ధతి ద్వారా నేర నియంత్రణలో పోలీసులు మరింత సమర్ధవంతంగా పని చేస్తారు అని అన్నారు సీసీ కెమెరాల ఏర్పా టుకు సహకరించిన వారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ వ్యాపార స్తులు ,పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొ న్నారు.

# స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

- **భాజాపా జిల్లాశాఖ అధ్యక్షుడు సిరికొండ బలరాం**
- **మండలంలో ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ**



**మంగపేట ఆగస్ట్ 14(జనంసాక్షి):** భారతదేశానికి స్వతంత్రం సాధించడం కొరకు పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్య మని మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన దేశ సేవ అని భాజపా జిల్లాశాఖ అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రావుల జానకిరామ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లాశాఖ అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరయ్యారు. ముందుగా హర్ హర్ తిరంగ్ ర్యాలీ ప్రభుత్వ జడ్పీ పాఠశాల నుండి మొదలు కొని తెలంగాణ సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనినినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం సిరికొండ బలరాం మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉగ్రదాడి సందర్భంలో దేశ రక్షణకై సైనికులు చూపిన ధైర్య సహసాలను ప్రస్తావిస్తూ, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాజపా జిల్లా, మండల, గ్రామస్థాయి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాహసిల్దార్‌ను సన్మానించిన గంటే ఉపేందర్ యాదవ్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14 (జనంసాక్షి):** చిల్పూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాల యానికి నూతన తహసిల్దార్ గా బత్తుల విజయ్ కుమార్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన తాహసిల్దార్ బత్తుల విజయ్ కుమార్‌ని గురువారం బిజెపి పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ తో పాటు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తాససిల్దా ర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమం లో బిజెపి నాయకులు చిల్పూర్ బీజేపీ మండల అధ్య క్షుడు గంటే ఉపేందర్ యాదవ్, బిజెపి జిల్లా నాయకులు బాల్నేని శ్రీనివాస్,పెండ్యాల దిలీప్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శులు వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రావణ్ యాదవ్,తోట రంజిత్,కట్ల అనిల్ ముదిరాజ్, గొల్లపల్లి శైలేష్ గౌడ్, అశోక్, రాజు, రవి, రమేష్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వర్షం బాధితులు అధైర్య పడవద్దు...

- **అండగా అధికారులు ఉంటారు**



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి):** పునరావాస కేంద్రంలో ఉన్న వారు అధైర్య పడవద్దని జిల్లా యంత్రాంగం అండగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం భారీ వర్షాల నేపథ్యంలో వరంగల్ నగరంలోని జలమయమైన లోతట్టు ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్, సంతోషి మాత కాలనీ, బృందావన్ కాలనీ నిర్వాసితులకు పోతన రోడ్ లోని మరాఠీ భవన్లో నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించి అందుతున్న తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు.వడ్డిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పునారావస కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదని, జిల్లా యంత్రాంగం అహర్నిశలు ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని ఎవరు ఆందోళన చెందకూడదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇక్బాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలుర విద్యార్థులకు కరెంట్ షాక్‌తో తీవ్ర గాయాలు





**మహదేవపూర్,ఆగస్టు 14(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ ఘాతుకంతో ముగ్గురు విద్యార్థులు అటెండర్ కు గాయాలయ్యాయి. ఆగస్టు 15 జండా పండుగ నేపథ్యంలో జెండాకు రంగులు వేయడానికి శ్రీరామ్ ఎనిమిదవ తరగతి, సుంకరి నవనీత్ ఎనిమిదవ తరగతి,దయ్యాపు రామ్ చరణ్ ఆరవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు అటెండర్ నవీన్‌తో కలిసి ఇనుప పైపును పై అంతస్తు నుండి కిందకు తీసుకు వస్తున్న క్రమంలో పాఠశాల వెనుక భాగంలో ఉన్న విద్యుత్ తీగలకు పైపు తగలడంతో పైపును పట్టుకున్న ముగ్గురు విద్యార్థులకు అటెండర్ కు విద్యుత్ షాక్ తగిలింది. మెట్ల పై నుండి కింద పడడంతో గాయాలయ్యాయి. ఉపాధ్యాయులు హుటాహుటిన సామాజిక ఆరోగ్య కేంద్రానికి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

- **కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు**



**చెన్నారావుపేట, ఆగస్టు 14(జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కోనాపురం గ్రామ మాజీ ఎంపీటిసి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు అన్నారు.మండలంలోని కోనాపురం గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేసారు. కందికొండ అనిల్, ఈసం పెళ్లి మింటు, పైస వినోద్, మండల రజితలకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూ. 1లక్ష 50 వేలు మంజూరు కాగా వాటిని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మండల నర్సింహా రాములు, కల్లెపు రవీందర్, మైదం ప్రభాకర్, పయిండ్ల యాకయ్య, పసునూటి మాణిక్యం, కల్లెపు ఎల్లగౌడ్, పాల్గొన్నారు.

## ఎనిమిదవ వార్డులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**నర్సంపేట ఆగస్టు 14 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని ఎనిమిదో వార్డులో శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది మాజీ వార్డ్ నెంబర్ నాడెం స్వ రూప నాగేశ్వర్ .ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ. దేవసాని స్వరూప 16000 వేల రూపాయలు జాటోత్ మమత 9000 వేల రూపాయల, చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.. వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ నాడెం స్వరూప నాగేశ్వర్ పట్టణ కార్యదర్శులు గిరగాని రమేష్, .పెన్నింటి కిరణ్, కాంగ్రెస్ నాయకులు ఎదురబోయిన శోభన్. పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మల్హర్, ఆగష్టు 14(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరిది లోని ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు గోకుల అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీసాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పండెంట్ సంపత్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణ అష్టమి వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థుల గోపికలు, శ్రీకృష్ణ వేశాధారణ పలువురుని ఆకటుట్టకున్నా యి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యా ర్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత దేశం పట్ల భక్తిశ్రద్ధల అవసరం




**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 14 (జనంసాక్షి):** "హర్ ఘర్ తిరంగా "కార్యక్రమంలో భాగంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారత జాతీయ ప్రతాకాన్ని చేతబట్టి కళాశాల నుండి ఎంజిఎం వరకు భారతదేశ పై భక్తిశ్రద్ధలు ,దేశభక్తి పెంపొందించేలా యువతకు, ప్రజలకు ప్రేరణ కల్పిస్తూ పెద్ద ఎత్తున జాతీయ భావన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అండ్ ఎన్ఎస్ఎస్ అధికారి మాట్లాడుతూ నేటి యువత వినోదము ,ఆనందం పై ఎక్కువ శ్రద్ధ చూపుతూ దేశము పట్ల సమాజం పట్ల నిర్లక్ష్యంగానే ఉంటున్నారని చెప్పవచ్చు కావున రేపటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువతలోపట జాతీయ భావము మరియు దేశభక్తి ,సైనికుల త్యాగాలను గుర్తు చేస్తూ దేశం పట్ల విధేయతగా ఉండే విధంగా ఈ తీరంగా ర్యాలీని నిర్వహించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్, కళాబృందం సభ్యులు చిరంజీవి, రమేష్ ,శివ మరియు సీనియర్ వాలంటీర్లు సాత్విక్ ,దేవిశ్రీప్రసాద్, క్రాంతి, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, సాయి హర్షిత్, సాదియాఫర్హీన్ , షాజహాన్ మహీన్ ,సన, మన్విత, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, ఆగస్టు 14 (జనంసాక్షి) :** మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది,మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధిని సాధించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ 20 లక్షలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ ను రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.గతంలో మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సాధికారదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు.అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.పిసిసి



అధ్యక్షులుగా ఉన్న సమయంలో మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ విలేజ్ గా మార్చారని, అలాగే డిజిటల్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామానికి హెల్త్ సెంటర్ మంజూరైనదని, రూ 50 లక్షల రూపాయలతో సీతారామస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు,నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సు కొనుగోలు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

## జిల్లా హెచ్‌సీఏ అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరపాలి

- ఒయంసిసి అధ్యక్షులు బొలిశెట్టి కిషన్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 14, (జనంసాక్షి):** హెచ్‌సీఏ నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని , జిల్లా హెచ్‌సీఏ అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరపాలని ఒయంసిసి అధ్యక్షులు బొలిశెట్టి కిషన్ డిమాండ్ చేశారు. గురువారం నాడు మంచిర్యాల పట్టణంలోని శివాజీ గ్రౌండ్ లో గురు క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమైనవి. ఈ పోటీలను ఒయంసిసి అధ్యక్షులు బొలిశెట్టి కిషన్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుముల నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్‌సీఏ నిర్వాహకుల వ్యవహారశైలి పై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో క్రీడా పోటీలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు క్రీడల కోసం అన్ని రకాల వసతులతో స్టేడియం నిర్మాణంకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు అకాడమీ నిర్వాహకులు దుర్గాప్రసాద్, విజయ్, వివేక్, నాయకులు తుముల ప్రభాకర్, అమ్రోస్, ఎడ్ల మల్లేష్, ఎలుక శ్రీనివాస్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



**క్రికెట్ అకాడమీకి మ్యాట్ విరాళం**

క్రికెట్ క్రీడాకారుల కోసం సుమారు 20వేల రూపాయల విలువ చేసే మ్యాట్ ను సీనియర్ క్రీడాకారులు బొలిశెట్టి కిషన్, తూముల ప్రభాకర్ గురు అకాడమీకి అందజేశారు. క్రీడాకారుల అభివృద్ధికి తమవంతు సేవలను అందిస్తామని తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నారావుపేట, ఆగష్టు 14 (జనంసాక్షి):** నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ లు పంపిణీ చేశారు. గురువారం మండలంలోని పాపయ్యపేట, తిమ్మరాయిని పహాడ్ గ్రామాలలో లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను అందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులను అందించడంలో విఫలం అయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులను అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గ్రామ కార్యదర్శులు రాజు, మమత, మాజీ ఉపసర్పంచ్ పూదోట అరులయ్య, మహమ్మద్ నిజామ్, మండల రవి, ఉప్పరి కొమురయ్య, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, అబ్బదాసి సుధాకర్, మేడి సంతోష్, అబ్బదాసి యాకయ్య, మల్లవరపు ఇన్నయ్య, ఎదనపెల్లి జయరాజు, కొండవీటి అంతయ్య, మంద నరేష్, విజయ్, సేవియా, బాలస్వామి, మేడి సాయి, వినోద్, కన్నం కుమార్, దేగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు దొంగిలించడం అంటే వారి హక్కులను దొంగిలించినట్టే

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు ప్రస్తుత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు.మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతలో దేశభక్తిని కలిగించడమే హర్ ఘర్ తిరంగా యాత్ర

• **చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్**

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14(జనంసాక్షి) :** యువతలో దేశ భక్తిని కలిగించడం కోసం హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడంజరిగిందని చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ అన్నారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేర కు, బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం గురువారం బిజెపి చిల్పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర చిల్పూర్ మండలకేంద్రంలో బిజెపిచిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంటే ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణ యాత్మక నాయకత్వానికి సాయుధ దళాల, ధైర్య సాహసాలు,దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సిందూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు.మోదీ నాయకత్వం లో కొత్త సుసంపన్న, బలమైన,ఆత్మనిర్బర్ భారత్‌కు ఇది నిదర్శనమని, ప్రతి పౌరుడికీ గర్వకారణమని, ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం తర్వాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్ర మాలను ఘనంగా నిర్వహిం చారని అన్నారు .అదే ఉత్సాహంతో జాతీయవాదం పెంపొందించడానికి ప్రజ ల్లో



రాబోవు తరాలకు దేశభక్తి భావం కలగజేస్తూ ముఖ్యంగా బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లానాయకులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, పెండ్యాల దిలీప్ కుమార్, మండల నాయకులు వెలిశాల శ్రీనివాస్, ముక్కెర శ్రవణ్ యాదవ్, తోట రంజిత్, కట్ల అనిల్ కుమార్, రవి, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు,బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజేందర్ గౌడ్ బీసీ రాజ్యాధికారం సమితి నుండి సస్పెండ్

**నర్సంపేట ఆగస్టు 14 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో.బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ మెంబర్ మరియు వరంగల్ జిల్లా కన్వీనర్ వంగ రవి యాదవ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం. గురువారం నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సమితికి వ్యతిరేకంగా ముంజల రాజేందర్ గౌడ్ వ్యవహరించడంతో అతన్ని ఈ బీసీ రాజ్యాధికార సమితి నుంచి సస్పెండ్ చేయడం జరిగింది అన్నారు అయినా కూడా రాజేందర్ గౌడ్ మా యొక్క బీసీ రాజ్యాధికార సమితి లోగోను వాడుకోవడం జరుగుతుంది ఈ యొక్క సంస్థలో పని చేసినప్పుడు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గ్రూప్ అడ్మిన్‌గా తొమ్మిది వందల పై చిలుకు మెంబర్లను గ్రూప్లో యాడ్ చేసినాడు అది కూడా సంస్థ ఆదేశాలతోనే వ్యతిరేకంగా పనిచేయడంతో బీసీ రాజ్యాధికార సమితి నుంచి ఇతన్ని సస్పెండ్ చేయడం జరిగింది అతను వేరే సంస్థలకు వెళ్ళిపోయి కూడా మా యొక్క సంస్థ లోగోను చట్ట విరుద్ధంగా వాడడం జరుగుతుంది పలుమార్లు మా అధినేత వద్దని చెప్పిన వినకుండా తన హిస్టారీతిక వ్యవహరిస్తున్నాడు ఇతనిపై చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నాము కావున బీసీ రాజ్యాధికార సమితికి సంబంధించినటువంటి వ్యక్తులు ఎవరు కూడా అతడు చేసేటువంటి కార్యక్రమాలకు గాని అతని పిలుపుకు గాని స్పందిం చవద్దని వారి పేర్కొన్నారు చేసిన మరో తప్పు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్ గౌడ్ యొక్క ఫోటోలు మార్ఫింగ్ చేసి కొత్తగా కార్యక్రమాలు నిర్వహించినట్లు పత్రికా ప్రకటనలు చేయడం జరిగింది ఇలాంటివి మరోసారి జరిగితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించడం జరుగుతుంది మా యొక్క బీసీ రాజ్యాధికార సమితి సంస్థను అడ్డుపెట్టుకొని ఎలాంటి కార్యక్రమాలు చేసినా కూడా ఇక ఉపేక్షించేది లేదని ముక్తకంఠంతో తెలియజే స్తున్నాను మా యొక్క సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నాము ఈ దేశం లోని ఈ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల అన్నిటికీ బీసీ రాజ్యాధికార సమితి నుంచి ఒకటే విన్నపం అన్ని పార్టీల్లో పనిచేస్తున్నటువంటి బీసీ నాయకు లందరూ కూడా బీసీల ఐక్యత కోసం పోరాటం చేయాలని బీసీలను కోరుచున్నాము తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలకు గాను అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలను వేయడం జరిగింది కావున బీసీ నాయకులంతా రాజకీయాలకి అతీతంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీసీ నినాదాన్ని ఎత్తుకొని విద్యా ఉద్యోగ రాజకీయ పదవులకై బీసీలు పోరాటం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి విజ్ఞప్తి చేస్తుంది ఈ భారత దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలకు ఒకటే విజ్ఞప్తి . బీసీలు ఉన్నటువంటి 56 శాతాన్ని 42 శాతానికి కుదించినా కూడా బీసీలందరూ ఈ బీసీ రిజర్వేషన్ల అమలుపరచమని పదేపదే రాజకీయ పార్టీల పైన ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది ఈ బీసీ రాజ్యాధికార సమితి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక జమ్మూ కాశ్మీర్ ఉత్తర ప్రదేశ్ బీహార్ రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో పాగా ఏయడానికి సిద్ధంగా ఉన్నదని చెప్పి ఈ భారతదేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల అన్నిటికీ ముక్తకంఠంతో తెలియజేస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ మరియు వరంగల్ జిల్లా కన్వీనర్ వంగ రవి యాదవ్ వరంగల్ జిల్లా నాయకులు కొక్కు అశోక్ ముదిరాజ్ మరియు సిలువేరు రవీందర్ లింగాల నాగరాజ్ ముదిరాజ్ నర్సంపేట మండల అధ్యక్షుడు సిలువేరు ద్రోణాచారి ఖానాపూర్ మండల్ అధ్యక్షుడు కోల వీరన్న దుగ్గొండి మండల అధ్యక్షుడు కడారి రాజు యాదవ్ నర్సంపేట నాయకులు సిహెచ్ రమేష్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేనురాను బిడ్డో సర్కారు దవాఖానకు అనేలా ఉంది

• **బీజేపీ పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి**

**బెల్లంపల్లి, ఆగస్టు 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి మరణాలకు అడ్డాగా మారిందని, రోగులు నేనురాను బిడ్డో సర్కారు దవాఖానకు అని జడుసుకుంటున్నారని బీజేపీ బెల్లంపల్లి పట్టణధ్యక్షురాలు దార కళ్యాణి ఆరోపించారు. గురువారం ఆమె బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో గోలేటికి చెందిన నిండు గర్భిణీ ప్రసవం కోసం వస్తే ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం సంభవించిందన్నారు. గర్భిణీ నిన్న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే నొప్పులు పడుతూ ఉందని, సరైన సమయానికి ప్రసవం జరగక కడుపులోనే బాబు చనిపోయాడని ఆరోపించారు. బాధితుల కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ని సిబ్బంది నిర్లక్ష్యంపై పిర్యాదు చేశారు. గతంలో బూడిది గడ్డ బస్తికి చెందిన గర్భిణీకి కూడా ఇలాగే జరిగిందని, గోల్ బంగ్లా బస్తికి చెందిన వృద్ధురాలు వైద్య సిబ్బంది లేక, పరికరాలు పనిచేయక మరణించిందని, కొన్ని నెలల క్రితం వైద్యము వికటించడం వల్ల రడగంబాల బస్తికి చెందిన మహిళ మరణించిందని, పాముకాటుకు గురైన బాలుడు చనిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఇలా ఎన్నో మరణాలు నమోదు అయినా కూడా ప్రభుత్వ యంత్రాంగం స్పందించడం లేదని ఆరోపించారు. ప్రమాదానికి సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆస్పత్రిలో సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గుమాస కమల, నాయకులు ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి, షేక్ గౌస్ బాబా, ప్రణయ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

**నల్లబెల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకి నల్లబెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. నర్సంపేటలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ ను ప్రారంభించడానికి వచ్చిన హరీష్ రావు అక్కడ హాస్పిటల్ ను ప్రారంభించిన అనంతరం నర్సంపేట నుండి మల్లంపల్లి



మీదుగా హనుమకొండకు వెళ్తుండగా రుద్రగూడెం గ్రామ జాతీయ రహదారి వద్ద బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా హరీష్ రావు కార్యకర్తలకు అభివాదం చేస్తూ పలకరించారు. నాయకు లతో మాట్లాడిన అనంతరం అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా, కోటిలింగా చారి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ తీసుకున్న సామాజిక సేవకుడు



**నర్సంపేట ఆగస్టు 14(జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని సామాజిక సేవకుడు “బెజ్జంకి ప్రభాకర్” అనారోగ్యానికి గురై ప్రయివేటు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకోగా ఎక్కువ మొత్తంలో ఖర్చులు కాగా ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ. 21,000 మంజూరు కాగా స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవ రెడ్డి చొరవతో ఆయన ఆదేశానుసారం 21వ వార్డ్ ఇంచార్జి, మాజీ వార్డ్ మెంబెర్ కొయ్యడి సంపత్, మాజీ వార్డ్ మెంబెర్ గాజుల రమేష్ లు అట్టి 21 వేల రూపాయల చెక”బెజ్జంకి ప్రభాకర్” కు అందజేశారు.నిరుపేద కుటుంబాలకు చేయూతగా ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని బెజ్జంకి ప్రభాకర్ తెలియజేశారు.కార్యక్రమంలో వార్డ్ ప్రతినిధి గిరగాని కిరణ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి

## కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ నాయకులు



**నెరడిగొండ ఆగస్టు14(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.గురువారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో మండలంలోని వడూర్ గ్రామ మైనారిటీ నాయకులు చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఆడే గజేందర్ ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని,గత ఎంపీ ఎన్నికల్లో తెలిసిందని, బిఆర్ఎస్ లో మైనారిటీలకు ప్రాధాన్యత బోథ్ నియోజకవర్గంలో లేదని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని,గత 10 సంవత్సరాలుగా బోథ్ నియోజకవర్గంలో లేని అభివృద్ధి 18 నెలలో జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి నాయుడు రవి పాల శంకర్ రాహేల్ గజ్జలఅశోక్.వసంత్ రావు ఇసాక్ కపిల్ మురళి గౌడ్ నవీన్ యువ నాయకులు ఎండి సద్దాం ఉన్నారు.

# అంగన్వాడి టీచర్లకు 18 వేలు చెల్లించాలి

• మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 14, (జనంసాక్షి):** అంగన్‌వాడీ టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ చంద్రయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం తేడా లేదని విమర్శించారు. ఫేస్ క్యాప్చర్ విధానంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి 100% పని చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్న మౌలిక సదుపాయాలు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అంగన్వాడి సెంటర్ లలో రిజిస్టర్లు కూడా ప్రభుత్వం అందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాల అమలుకు అంగన్వాడి టీచర్లను అనేక పద్ధతులలో ఉపయోగిస్తూ ప్రభుత్వ అవసరాలు మాత్రం తీర్చుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని అది హామీ వరకే పరిమితమైందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనాలు అదేవిధంగా ఫేస్ క్యాప్చర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ సూపర్వైజర్ల ఒత్తిడి పెరిగిందని ప్రభుత్వం ఇచ్చే మౌలిక సదుపాయాలు పంపించకుండా 100% పని చేయాలనీ మాత్రం బెదిరింపు గురి చేయడాన్నీ తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కలిందర్ అలీ ఖాన్, తోకల సరస్వతి, రమా,సురేఖ, అరుణ,తిరుమల,పద్మ,శారద,శంకరమ్మలు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**బచ్చన్నపేట జూలై 14 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని మాదిగల ఆరాధ దైవం మాతమ్మ తల్లి మరియు పోచమ్మ తల్లి బోనాలను శివ సత్తుల పూనకాలతో పోతురాజుల ఆటల కోలాహంతో ఘనంగా నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అందర్నీ చల్లగా చూడాలని వర్షాలు బాగా కురిసి పాడిపంటలు చల్లగా ఉండాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో, అల్వాల ఎల్లయ్య, పైసా బిక్షపతి, గంధ మల్ల జంపయ్య, కర్రే శ్రవణ్ కుమార్, రాగిశెట్టి అబ్బ సాయిలు, భావండ్లపల్లి యాదగిరి, అలవాల నర్సింగరావు, అల్వాలరాజు, అల్వాల నవీన్, దయాకర్, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**బెల్లంపల్లి, ఆగష్టు 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో గురువారం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్‌లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొదటి విడత లక్షరుపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింద న్నారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, ప్రతి పేదవాడికి గౌరవప్ర దమైన నివాసం కల్పించడానికి మొదటి విడతలోనే ఇండ్లు మంజూరు చేసింద న్నారు. ప్రజల మనిషిగా ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలిచే ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి, పట్టుదల, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో, నెన్నెల మండలంలో అభివృద్ధి సాగుతుందన్నారు. కాంగ్రెస్ పాలన అంటే పేదల సంక్షేమం అని మాట ఇస్తే పని చేసి చూపుతుందన్నారు. గత పదేళ్ల పాలనలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం పేదల గుడిసెలు మెరుగుపరచడం గానీ, కొత్త ఇళ్లు మంజూరు గానీ చేయకు ండా కాలక్షేపం చేశారన్నారు. పేదల సొంతింటి కల సంకల్పాన్ని నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు నెన్నెల మండల ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, నాయకులు చెన్మోజి శంకరయ్య, గడ్డం సాంబ మూర్తి గౌడ్, ఎండీ మొహిద్ ఖాన్, గడ్డం పెంటా గౌడ్, ఠాకూర్ రణవీర్ సింగ్, జంబి పోషం, ఈగం లక్ష్మీ, యువకులు మిట్ట కిరణ్, పుప్పాల చిరంజీవి, నారా మల్లేష్, అబ్బర్ల వెంకటేష్, బండి రాకేశ్, రాచర్ల రాజేష్, ధరావత్ సోనీ, మిట్ట వెంకటేష్, అల్లంపల్లి సంతోష్, సంజీవ్ పాల్గొన్నారు.

# ఎర్రవాగు బ్రిడ్జి పనులను పరిశీలించిన నాయబ్ తహసీల్దార్



**బెల్లంపల్లి, ఆగష్టు 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఎర్రవాగు బ్రిడ్జి పనులను గురువారం నెన్నెల నాయబ్ తహసీల్దార్ ప్రకాష్ పరిశీలించారు. గత వారం రోజులుగా కురిస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎర్రవాగు తాత్కాలిక వంతెన తెగి పోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిన విషయం విధితమే కాగా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని సూచించారు. వర్షాల ప్రభావం ఉన్నందున రాకపోకలకు ఎలాంటి అతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, నాయకులు పోచి రెడ్డి, గన్న సతీష్ తదితరులు ఉన్నారు.

# కన్నాల ఎర్ర చెరువును కబ్జా కోరల నుంచి కాపాడండి

• సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక డిమాండ్



**బెల్లంపల్లి, ఆగష్టు 14, (జనంసాక్షి):** కన్నాల ఎర్ర చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ కబ్జా కోరల నుంచి కాపాడాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు కన్నాల ఎర్ర చెరువును సందర్శించి కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎర్ర చెరువు నుంచి వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోతుందన్నారు. ఎర్ర చెరువును పునరుద్ధరించి, చెరువు కింద భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారులకు చేపల పెంపకం ఉపాధినిచ్చే చెరువును, గీతా కార్మికు లకు ఉపాధినిచ్చే తాడి చెట్లను, సైతం గతంలోనే కబ్జా కోరులు కూకటివేళ్లతో తీసివేశారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు జరిమానాలు విధించి చేతులు దులుపుకున్నారన్నారు. కన్నాల ఎర్ర చెరువుకు పైన సుబ్బారావు తోటలో మరొక రియల్ ఎస్టేట్ వ్యాపారం, ప్లాట్ల బిజినెస్ నడుస్తుందన్నారు. దీంట్లో కూడా ఒక చెరువు ఉందని, దీనికి కూడా గండి కొట్టారని ఆరోపించారు. ఇవి రెండు కూడా లింకు చెరువులని, కరోనా కాలం లోనే అవకాశాన్ని అదునుగా చేసుకొని చెరువు కట్టకు గండి కొట్టిన దుండగు లను కఠినంగా శిక్షించాలని అధికారులను కోరారు. పురాతన చెరువైన ఎర్ర చెరువును గతం నుండి బడా భూ యజమానికి అనుకూలంగా క్రమంగా కుదిస్తూ చెరువు విస్తీర్ణాన్ని తగ్గించి ఆ ప్రాంత బడా భూ యజమానికి అనుకూ లంగా రికార్డులు తయారు చేయించుకొని ఎర్ర చెరువును కబ్జాకు గురి చేశారని ఆరోపించారు. ఇప్పుడు తిరుమల హిల్స్ యజమాన్యం ఏకంగా చెరువు కు గండి కొట్టడం ద్వారా నది భూగర్భంలోనే ఇండ్లు నిర్మించుకుంటూ, ఎఫ్టీఎల్, లెవెల్ లో ప్లాట్లు విక్రయిస్తున్నారన్నారు. ముంపుకు గురి కాకుండా ఉండడానికి ఏకం గా చెరువుకే గండి కొట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్న దీనిపై కన్నా ల, లక్ష్మీపూర్ ప్రజలు, మాజీ సర్పంచు ఫిర్యాదు చేసినప్పటికీ దున్నపోతుపై వాన పడ్డట్టుగా స్పందించకుండా ఉంటున్నారన్నారు. అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే డిఎంఎఫ్టి నిధులతో ఏకంగా ఈవెంచర్లోకి రోడు వేయించడం దానికి బలం చేకూర్చున్నదన్నారు. తమకేది బాధ్యత లేదన్నట్టుగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులపై, విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే ఎర్ర చెరువు ఆక్రమణపై సమగ్ర విచారణకు ఆదేశించి సంబంధిత అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎండీ చాంద్ పాషా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ మణిరామ్ సింగ్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకుడు గోగర్ల శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబాల మహేందర్, టీడీపీ పట్టణ నాయకులు బొల్లు మల్లయ్య, శంకర్, వేల్పుల శంకర్, దాసరి కుమార్, దుగుట రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా బైక్ ర్యాలీ దేశభక్తి, ఐక్యతను చాటుతుంది

• ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 14 (జనంసాక్షి) :** తిరంగా జెండా బైక్ ర్యాలీ ప్రజల్లో దేశభక్తి, ఐక్యతను పెంపొందిస్తాయని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ప్రధాన మం త్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు హరిగర్జెండా తో దేశం ఒక్క దాటిపై ఉంటుందని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ఎమ్మె ల్యే నివాసం నుండి పట్టణంలోని పలు వీధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు శివకుమార్, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని విమర్శించడం సరికాదు

**• బిజెపి మండల అధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్ యాదవ్**



**కడెం: ఆగస్టు 14(జనంసాక్షి):** భారతదేశ ప్రధాన మంత్రి మోడిని విమర్శించే స్థాయి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కు లేదని భారతీయ జనతా పార్టీ కడెం మండల అధ్యక్షుడు కాశీవేని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కడెం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.. భారతదేశ ప్రధాని మోడీ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంటే, అది చూసి ఓర్వలేని స్థానిక నాయకులు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఢిల్లీ సభలో ప్రధానమంత్రి మోడీ పట్ల అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మరియు అలాగే భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గిరిజన నాయకుడైన రితీష్ రాథోడ్ ను గుండు గాడు అంటూ వక్రీకరించి మాట్లాడడం మానుకోవాలని హితవుపలికారు. జన్నారం మండల కేంద్రంలో 26 రోజులు గాకవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని నిరాహార దీక్షలు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అటవీ ఆంక్షలు ఎత్తివేస్తే, నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్వయంగా తానే ఎత్తి వేయించినట్లు చెప్పుకోవడం హాస్య స్పందనంగా ఉందన్నారు. ఎమ్మెల్యేనే అటవీ ఆంక్షలు ఎత్తివేఇస్తే మరి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలుగా ఉన్న సమయంలో ఎందుకు అటవీ ఆంక్షలు తొలగించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మీద నాయకుల పైన బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధర్మాజీ కిష్టయ్య, మోహన్ నాయక్, జక్కుల సత్తయ్య, ముల్కీ కృష్ణ, తిరుమలయ్య, శ్రీరామ్, నల్గొండ నాయకులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**• భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి**




**కడెం: ఆగస్టు 14(జనంసాక్షి):** భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్ లో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో ప్రాజెక్టు పై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈలు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## స్వాతంత్రదినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 14 (జనంసాక్షి):** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించి, వేడుకలు సజావుగా జరిగేలా చూడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్‌లో నిర్వహించనున్న అధికారిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిసిపిలు అంకిత్ కుమార్, షేక్ సలిమా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పందిరులు, మైదాన సదుపాయాలు, వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రతి అంశాన్ని శ్రద్ధగా సమీక్షించి, సమర్థవంతమైన నిర్వహణకు పలు సూచనలు చేశారు. స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికి గర్వకారణమైన రోజని, ఈ వేడుకలు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో పాల్గొన నున్న విద్యార్థులకు తాగునీరు, వైద్య సహాయం, వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేక కూర్చోవడం, శబ్ద వ్యవస్థ, జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు.వేదిక సమీపంలోని ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించిన కలెక్టర్ స్థానిక పోలీసు మరియు ట్రాఫిక్ అధికారులతో చర్చించి తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శుభం, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రేడిసి, మున్సిపల్ పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి



**పెద్దవంగర ఆగష్టు 14(జనంసాక్షి):** ఎస్బిఐ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని విడ్స్ సిఎఫ్ ఎల్ కౌన్సిలర్ అనపురం శ్యామ్,అన్నారు.గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలలో స్థానిక ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జన సురక్ష క్యాంపు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఖాతా కలిగి ఉ ండాలని బ్యాంకు ఖాతా లేని వారికి జన సురక్ష క్యాంపులో భాగంగా అక్కడికక్కడే ఖాతా ఓపెన్ చేస్తామని, అలాగే 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు సంవత్సరానికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద 20 రూపాయలు కట్టుకోవాలని, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు 436 రూపాయలు బ్యాంక్ ఖాతాలో కట్టుకోవాలని, ఏపీ వై, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఎన్పీఎస్ వాత్సల్య పథకం, సైబర్ క్రైమ్, ఆర్ ఈ కేవైసీ గురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మహ్మద్ పాషా, సుధాకర్, జ్యోతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అన్ని విధాల అవగాహన కల్పిస్తున్నాం

**• డాక్టర్ రాజా రమేష్**



**నిర్మల్ రూరల్,ఆగస్టు14 (జనంసాక్షి):** జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజా రమేష్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిలోని టిహబ్‌ను సందర్శించారు .ఈ సందర్భంగా టీహబ్‌లో అందుతున్నటువంటి రక్త పరీక్షల నమూనాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్టర్‌లను పరిశీలించారు.అనంతరం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశానుసారం జిల్లాలో వారంలో ప్రతి మంగళ,శుక్రవారంలో ఇంటి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా వాటి నివారణకై వైద్య సిబ్బంది 599 టీమ్స్‌గా ఏర్పడి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు.డెంగీ,మలేరియా,చికెన్ గున్యా,తదితర వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇంటి పరిసరాలలో పాత టైర్లు,పాత రోళ్ళు,కొబ్బరి బొండాలు,కొబ్బరి చిప్పలు, కప్స్,కూలర్లు, మొక్క కుండీలు,తదితర వాటిని శుభ్రంగా ఉంచాలని ఎప్పటి కప్పుడు నీటిని తీసివేయాలని ప్రజలకు సూచిస్తున్నట్లు తెలిపారు .ఏమైనా జ్వరం, చలితో కూడిన జ్వరం,ఒళ్ళు నొప్పులు,నీరసం వాంతుల లక్షణాలు ఉన్నట్లయితే సమీప ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

## బాధిత కుటుంబాలను ప్రమర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**గూడూరు,ఆగస్టు14(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన పేరాల వెంకన్న ,గొల్లగూడెంకు చెందిన కోరే మల్లమ్మ,మండల కొమురమ్మ, పొనుగో డు గ్రామం రాములు తండ గ్రామ పంచాయతీకి చెందిన మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ భర్త వీరు నాయక్ మృతి చెందాగా వారి ఇంటికి వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.వారి వెంట జలగం సంపత్ రావు, నూకల సురేందర్,వాంకుడోత్ కటార్ సింగ్,చీదురు వెంకన్న,ఎండీ రహీం,బోడ ఎల్లయ్య, బెజ్జం రమేష్,మండల కుమార్,నరసింహ ఎదునూరి వెంకన్న, ఉన్నారు.

## గిర్నిబావిలో హరీష్‌రావుకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 14 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కు మండలంలోని గిర్నిబావిలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.గురువారం నర్సంపేట ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి కి స్వాగతం పలికిన దుగ్గొండి బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మండల కమిటీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు.క్లస్టర్ బాధ్యులు కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి శంకేసి కమలాకర్, గ్రామ ఇన్చార్జులు ఫ్యాక్స్ చైర్మన్లుమాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీసీపీ రవికి ఇండియన్ పోలీస్ మెడల్

● **అభినందించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ ప్రతినిధి (జనంసాక్షి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగంలో అడిషనల్ డీసీపీగా పనిచేస్తున్న నల్లమల రవి కేంద్ర ప్రభుత్వం అందించే ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా ఏనుగొండకు చెందిన రవి 1991లో పోలీసు శాఖలో చేరి ఉమ్మడి మెదక్ జిల్లా శివంపేట, తూప్రాన్, మునిపల్లె పోలీసు స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు.

ఆ తర్వాత సీఐగా పదోన్నతి పొంది అమ్రాబాద్, మిర్యాలగూడ, సదాశివపేటలో పనిచేశారు. డీఎస్పీగా సంగారెడ్డి, జహీరాబాద్,



అడిషనల్ డీసీపీ హోదాలో కరీంనగర్ పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగంలో పనిచేస్తున్నారు.

**ఫైర్‌మెన్ నగేశ్‌కు విశిష్ట సేవా పతకం**

ములుగు ఫైర్ స్టేషన్‌లో లీడింగ్ ఫైర్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న తాళ్ల నగేశ్ జాతీయ స్థాయి విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. అగ్నిమాపక శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా నలుగురు అధికారులకు సేవా పతకాలు లభించగా అందులో నగేశ్‌కు చోటు దక్కింది. ఈ మేరకు ఫైర్ ఆఫీసర్ కుమారస్వామితో పాటు సిబ్బంది నగేశ్‌ను అభినందించారు.



## 19 నుండి 22 తేదీలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

● **సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య**

**ములుగు/వెంకటాపూర్,ఆగస్ట్14(జనం సాక్షి) :** గురువారం రోజున వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలోని సహకార సంఘం గోధాం వద్ద సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఏర్పడ్డ సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలు ఈ నెల 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో ఏర్పాటు చేయడం జరిగినది. కనుక ఆ జెండాకు అండగా ఉండే కార్మికులు, కర్షకులు,హమాలీ,విధ్యార్థులు,మహిళలు, రెగ్యులర్ కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,స్కీం వర్కర్స్,సబ్బండ వర్గాలు హజరై జయప్రదం చేయవాల్సింది కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు,గాలి సమ్మన్న,రొక్కల బిక్షపతి,జనగాం రామస్వామి,బీసుల కిష్టయ్య,గుర్రం రమేష్,మొట్ల మొగిలి,పెరుక పోషాలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ రంగులతో తినుబండారాల తయారీ భేష్



ఆవరణ లో స్టాల్‌ను ఏర్పాటు చేసి ప్రదర్శించేలా చూడాలని సిఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఏంఐఎస్ కో- ఆర్డినేటర్ గౌతమి, వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ పవన్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్లి, ఆగస్టు 14(జనం సాక్షి) :** వర్షాకాలం వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణలో భాగంగా వంగర పిహెచ్‌సి వైద్య బృందం ఆధ్వర్యంలో రంగయ్యపల్లి, రత్నగిరి, రంగయ్యపల్లె, భీమదేవరపల్లి గ్రామాల్లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని జ్వరం కేసులను గుర్తించి ఆర్డిటి పరీక్షలు నిర్వహించారు. తదుపరి దోమల పెంపకం నివారణకు డ్రై డే కార్యక్రమాల ప్రాముఖ్యతపై గ్రామస్థులకు వైద్య సిబ్బంది సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీనా, సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బస్టాండ్ ఇలా... ప్రయాణం సాగేది ఎలా?

అసౌకర్యంగా ఉన్న ఈ బురద గుంతలను ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పూడ్చివేసి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించబడిన గూడూరు ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారిన సమయంలో గతంలో గూడూరు సర్పంచ్ గా ఉన్న నునావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ తోటి మాట్లాడి ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని,పలుమార్లు నర్సంపేట ఆర్టీసీ మేనేజర్, డీఎం,కలసి వినతి పత్రాలను అందించిన దాఖలాలు ఉన్నాయని,ఐన వారు పట్టించుకోక పోవడంతో,వారిని గూడూరు బస్టాండ్ కు పిలిపించి బస్టాండ్ పరిస్థితిని చూపించి వినియోగంలోకి తీసుకురావాలని వారిని కోరగా వారు స్పందించకపోవడంతో రమేష్ నాయక్ ముందుకు వచ్చి బస్టాండ్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ,లోతుగా ఉన్న బస్టాండ్ ఆవరణలో మొరం పోసి చదును చేపించి మామూలుగా బస్సులను లోపలికి వచ్చే విధంగా బస్టాండ్ ను వెలుగులోకి తీసుకొచ్చినారు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్..,**

మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు బస్టాండ్ వర్షం కారణంగా బురదమయంగా మారింది. దీనివల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు,బస్సు ఎక్కే, దిగే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బస్టాండ్ పరిస్థితిని గమనించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**శాశ్వత పరిస్కారం చేయాలి : బత్తుల లక్ష్మన్ స్థానికుడు**



కొన్ని ఏండ్లుగా బస్టాండ్ అభివృద్ధి నోచుకోక ప్రయాణికులు కష్టాలు పడుతున్నారని, వామ్మో ఇదేం బస్టాండ్ రా నాయనా అని, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని,బస్టాండ్ లో ఆవరణలో సీసీ వేయించాలని కోరారు.

**పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన,బస్టాండ్ మారలే: కాయితోజు దేవేంద్రచారి, పొనుగోడు**



ఎన్నికలు వచ్చినప్పుడల్లా పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన, ఎమ్మెల్యేలు, ఎం పీలు, మారిన గూడూరు బస్టాండ్ ను పట్టించుకునే నాథుడే లేడని, ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి,నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలనీ కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**శాయంపేట, ఆగస్టు 14 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బల్ల సంతోష్ మృతి చెందగా అతని కుటుంబానికి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనెపెల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో 32,500 ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకుల రాజు ఉపాధ్యక్షులు మాదారపు అభిలాష్ ,మోరె రాజయ్య, మోర శీను,కూరాకుల సంతోష్,పెద్దిరెడ్డి రగోతం రెడ్డి , వైద్యుల వెంకటరెడ్డి ,సామంతుల సురేష్, దొడ్డిపాక సమ్మయ్య ,వైద్యుల ఆది రెడ్డి ,బుగులు శ్రావణ్ మాధవరపు చిరంజీవి పోలపల్లి అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ చెన్నారావుపేట మండల నూతన కమిటీ ఎన్నిక





**చెన్నారావుపేట, ఆగస్టు 14(జనం సాక్షి):** ధర్మ సమాజ్ పార్టీ చెన్నారావుపేట మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అలువాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కేశపాక వంశీ, ప్రధాన కార్యదర్శిగా పసునూరి సామ్యూల్,కార్యదర్శిగా చెరిపెల్లి అఖిల్,కార్యదర్శిగా మంతెన బాబు, కోశాధికారిగా పసునూరి రఘు, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా దిలీప్, రాజు, శ్రావణ్, శేఖర్, సాగర్, బాబులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## సీసీ కెమెరాల ఆధారంగా దొంగ పట్టివేత

కనిపించిన సంద్ర రవీందర్‌ను కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు గుర్తించి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.40,000 విలువైన రెండు కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చిన అనంతరం రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తులో చాకచక్యం ప్రదర్శించిన కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ను ఎస్సై రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

## పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కొమరంభీం ఆసిఫాబాద్ (జనంసాక్షి) :** కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్‌ధోత్రే పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో వేడుకల ఏర్పాట్లను ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా లో స్వాతంత్ర వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.